క్లుప్తంగా

మాదాసి కుర్వలు ఏకమవ్వాలి

సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు విఠలయ్య

నందిగామ: మాదాసి కుర్వలు ఏకమైతేనే ఎస్సీ సర్టిఫికెట్లు సాధ్యమవుతాయని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు విఠలయ్య అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడలో శనివారం రాత్రి సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా శంకరయ్య, అధ్యక్షుడిగా శేఖర్, ఉపాధ్యక్షుడిగా బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా వెంకటేశ్, సభ్యులుగా బీరప్ప, శేఖర్, శేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, వెంకటేశ్, నారాయణ, శ్యామలీల, శ్రీను, శ్రీకాంత్, రమేశ్, మల్లేశ్, రామకృష్ణ, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు ముందుకు రావాలి

కాంగ్రెస్ సీనియర్ నేత వెంకట్‌రెడ్డి



సురంగల్ గ్రామానికి వైకుంఠ రథం అందజేస్తున్న మాధవరెడ్డి

మొయినాబాద్: యువత సామాజిక సేవ చేసేందుకు ముందుకు రావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్‌కు చెందిన యాలాల మాధవరెడ్డి తన తాత స్వర్గీయ యాలాల నారాయణరెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి అంతిమ యాత్ర వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో చివరి మజిలీ చేరేందుకు అవసరమైన అంతిమ యాత్ర వాహనాన్ని గ్రామానికి అందజేయడం అభినందనీయమన్నారు. ఇది గ్రామంలోని అన్నివర్గాలవారికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, శ్యాంరెడ్డి, బల్వంత్‌రెడ్డి, రాజు, విశ్వనాథం, శేఖర్‌చారి, శ్రీధర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌చారి, రాజు, దర్శన్, పాండుయాదవ్, కిష్టయ్యగౌడ్, యాదయ్య, చంద్రయ్య, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ డీఎస్పీ



ఇంటింటి ప్రచారం డీఎస్పీ నాయకులు

కేశంపేట: మండల పరిధిలోని నిర్దవెళ్లి గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి డీఎస్పీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బహుజనుల సమస్యల పరిష్కారం డీఎస్పీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, రమేశ్, అంజి, శ్రీకాంత్, పురుషోత్తం, నరేశ్, విష్ణు, ఆనంద్, శ్రీకాంత్, కృష్ణ, ప్రవీణ్, అనిల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి స్నేహ హస్తం



చిన్నారులకు బాండ్లను అందజేస్తున్న మృతుడి మిత్రబృందం

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో వల్లాటి ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయనతో చదువుకున్న పదోతరగతి మిత్రులు ఆయన కుటుంబానికి స్నేహ హస్తం అందించారు. మృతుడికి ఇద్దరు బాలికలు ఉండడంతో వారి పేరిట రూ.40వేల చొప్పున పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందుకు సంబంధించిన బాండ్లను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, శివయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, శేఖర్‌జీ, యాదయ్య, రాజు, భాస్కర్, నరేశ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన బస్సు.. స్పందించిన సర్పంచ్‌లు

షాబాద్: మండల పరిధిలోని హైతాబాద్ నుంచి నాందార్‌ఖాన్‌పేట్ చెరువు కట్ట మార్గంలో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును నిలిపివేశారు. స్పందించిన హైతాబాద్, పెద్దవేడు, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, లింగం, శేఖర్‌రెడ్డి గుంతలు పూడ్చివేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సు సర్వీసు నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, పలువురు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తామే స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో గుంతలు పూడ్చివేయించామన్నారు. ఈ కార్యక్రమంలో దామర్లపల్లి, పెద్దవేడు ఉపసర్పంచ్‌లు నారదరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాజుగౌడ్, రాంచందర్‌గౌడ్ తదితరులున్నారు.

గుంతల్లోనే ప్రయాణం

- అధ్వానంగా అంతారం-మన్‌మర్రి మార్గం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెబుతున్న పాలకుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. రోడ్లు గుంతలమయంగా మారి నడిచి వెళ్లాలన్నా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నామని ద్విచక్రవాహనదారులు వాపోతున్నారు.

షాబాద్: గుంతలతో అధ్వానంగా మారిన రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి రాకపోకలు సాగించాలంటేనే జంకుతున్నారు. మండల పరిధిలోని అంతారం నుంచి మన్‌మర్రి, షాబాద్ నుంచి నరెడ్లగూడ వరకు, పోతుగల్ నుంచి మాచన్‌పల్లి వరకు, మల్లారెడ్డిగూడ నుండి ఎర్రోనిగూడ వరకు వెళ్లే దారులు అస్తవ్యస్తంగా మారాయి. ఈ రోడ్డు ప్రయాణించాలంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

అడుగడుగునా గుంతలు

అంతారం స్టేజి నుంచి మన్‌మర్రి వరకు రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. మన్‌మర్రి నుంచి వందలాది మంది ప్రజలు నిత్యం ఉద్యోగాలు, నిత్యావసర సరుకుల కొనుగోలు కోసం షాబాద్, షాద్‌నగర్‌కు వెళ్తుంటారు. నిత్యం ఈ గుంతల రోడ్డుపై ప్రయాణం చేయడంతో వెన్నునొప్పి, నడుమునొప్పి వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మన్‌మర్రి రోడ్డు దుస్థితి

నిత్యం ప్రమాదాలు



రోడ్డుపై గుంతలు ఉండటంతో రాత్రిళ్లు బైక్‌పై ప్రయాణించాలంటే భయంగా ఉంటుంది. ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి

– బండ నర్సింహారెడ్డి, మన్‌మర్రి

గుంతలు పూడ్చాలి



అంతారం స్టేజి నుంచి మన్‌మర్రి వరకు రహదారి గుంతలు ఏర్పడ్డాయి. ఇవి చెరువులను తలపిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ప్రయాణం ప్రమాదకరంగా ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు బాగు చేయాలి.

– నర్సింహులుగౌడ్, మన్‌మర్రి

అగ్నివీరుడుకి ఘన సన్మానం



వరుణ్ రెడ్డిని సన్మానిస్తున్న రేగడిచిల్కమర్రి గ్రామస్తులు

కొందుర్గు: దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ ఆర్మీ నియామకాల్లో భాగంగా మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామానికి చెందిన వరుణ్ రెడ్డి అగ్నివీరుడికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశ సేవ కోసం ఆర్మీలో నియామకం పొందడం అభినందనీయమని.. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గిరి, శ్రీనివాసు, రాజ్‌కుమార్, రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి

- ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చేవెళ్ల: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోని ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాలలో ఆదివారం శ్రీ సాయి సేవా సమితి(వనస్థలిపురం)వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు శివకుమార్, సత్యనారాయణగౌడ్, నాయకులు సంజీవ, రాములు, మాధవరెడ్డి, జంగారెడ్డి, వాజిద్, శంకర్, హఫీజ్, రాంచంద్రయ్య, లక్ష్మయ్య, ఆసీఫ్, చిన్న, శ్రీనివాస్, యాదయ్య, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటం



తిర్మలాపూర్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సంఘం నాయకులు

సీఐటీయూ సహాయ కార్యదర్శి దేవేందర్

షాబాద్: కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరూ ఐక్యంగా హక్కులు సాధించుకోవాని సూచించారు. కార్మికులకు కనీస వేతనాల అమలు కోసం పాలకవర్గాలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు సత్తయ్య, చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు భాస్కర్, తిర్మలాపూర్ సీఐటీయూ నాయకులు భీమయ్య, కృష్ణ, లక్ష్మయ్య, అర్జున్, రవి, రత్నమ్మ, బాబయ్య, అనంతయ్య, వెంకటయ్య, యాదయ్య, వగులయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై శ్రద్ధ తప్పనిసరి

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న విజయలక్ష్మి తదితరులు



కొత్తూరు: పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, విద్యార్థులు

శంకర్‌పల్లి: పరిసరాల పరిశుభ్రతపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి అన్నారు. 'ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాలు దరిచేరవన్నారు. ప్రతీ ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్లు శేత్య, సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొత్తూరు: పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించాలని మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంలో ఆదివారం జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒక గంట పాటు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లావణ్య ముఖ్యఅతిథిగా హాజరై స్వచ్ఛత హి సేవా మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరు తడి పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధోలే, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కమిషనర్ వీరేందర్, కుమార్, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేరిస్తేనే విధులకు..

మధ్యాహ్న భోజన కార్మికుల సంఘ నియోజకవర్గ అధ్యక్షురాలు చిట్టెమ్మ



షాద్‌నగర్: సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

షాద్‌నగర్: డిమాండ్లు నెరవేరిస్తేనే విధులకు హాజరవుతామని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు చిట్టెమ్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిట్టెమ్మ మాట్లాడుతూ.. జీఓ 8 ప్రకారం ప్రభుత్వం బకాయిలతో సహా వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహణను అక్షపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దని.. కోడిగుడ్లకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలన్నారు. వంట గ్యాస్ సబ్సిడీ అందజేయాలన్నారు. షరతులు లేకుండా బ్యాంక్ రుణాలివ్వాలని కోరారు. శిరీష, జంగమ్మ, అమృత, రజిత, మాధవి, రెహానా, సరోజ, ఊర్వశీ, విజయలక్ష్మి, బుజ్జమ్మ పాల్గొన్నారు.

పాలమూరు సభకు బీజేపీ శ్రేణులు

షాద్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభకు షాద్‌నగర్ నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలను బీజేపీ నేతలు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, విజయ్‌కుమార్, అందె బాబయ్య జెండా ఊపి ప్రారంభించారు. వెంకటేష్‌గుప్తా, వెంకటేష్, సుధాకర్, విజయ్ భాస్కర్, శ్రీనివాస్, ప్రదీప్, తదితరులున్నారు.

కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ నుంచి..

కొందుర్గు పాలమూరు ప్రజా గర్జన సభకు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ పరిధి గ్రామాల నుంచి ఆదివారం బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సభకు కొందుర్గు మండల ఇన్‌చార్జిగా వ్యవహరించిన అందె బాబయ్య, చౌదరిగూడ మండల ఇన్‌చార్జిగా వ్యవహరించిన శ్రీవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

శాంతి, ఐక్యతల సందేశం



ర్యాలీలో ముస్లింలు

మొయినాబాద్: మహ్మద్ ప్రవక్త జన్మదినం శాంతి, ఐక్యతల సందేశం ఇస్తుందని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. పలు పార్టీల నాయకులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం



వృద్ధురాలిని సన్మానిస్తున్న సర్పంచ్

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని సర్పంచ్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లేశ్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్, మల్లేశ్, జగన్‌రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్, ఆంజనేయులు, ఇస్మాయిల్, శంకర్, అశోక్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతికి ప్రతీకలు

జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత



కొత్తూరు: లడ్డూ కైవసం చేసుకున్న రిషికేశ్, రానాప్రతాప్

కొత్తూరు: పండగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని కొత్తూరు జెడ్పీటీసీ సభ్యురాలు ఎమ్మె శ్రీలత అన్నారు. ఆదివారం ఆమె మండలంలోని ఎస్‌బీపల్లి గ్రామంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వేలంలో ఎమ్మె రిషికేశ్, రానాప్రతాప్ రూ.1.15లక్షలకు లడ్డూ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, నాయకులు వెంకటయ్య, బాలరాజు, శ్రీశైలం, అజయ్, ఆంజనేయులు, కృష్ణయ్య, పాండు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ శోభాయాత్ర

షాబాద్: మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి లడ్డూ వేలం వేయగా గ్రామానికి పెద్ద లడ్డూను గ్రామానికి చెందిన సంధ్యా మల్లికార్జున్ గౌడ్‌రూ.లక్షలకు, మరో లడ్డూను గ్రామస్తుడు ప్రవీణ్‌యాదవ్ రూ.55 వేలకు కైవసం చేసుకున్నారు.

కాకునూరులో..

కేశంపేట: మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలోని గాంధీచౌక్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపంలో శనివారం రాత్రి లడ్డూ వేలం వేశారు. గ్రామానికి చెందిన కుమ్మరి రామకృష్ణ రూ.2.15లక్షలకు, గణపతి మాలను గ్రామానికి చెందిన వడ్ల శ్రీను రూ.21వేలకు దక్కించుకున్నారు. అనంతరం ఎస్‌వి బీఎన్ఎస్ వరప్రసాద్ ప్రత్యేక పూజాలు చేశారు.



షాబాద్: లడ్డూ కైవసం చేసుకున్న భక్తులు



కేశంపేట: లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు

'గ్యారంటీ'తో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

తలకొండపల్లి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీకు పూర్వ వైభవం రానుందని పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మెదక్‌పల్లిలో గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా ప్రజలను కలుసుకున్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌కు రెండు కళ్లలాంటివన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని, దీంతో కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు అంజయ్యగుప్తా, రవీందర్‌యాదవ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఆశ'ల ఆందోళన

కేశంపేట: ఆశ కార్యకర్తలు తమ డిమాండ్ల పరిష్కారానికి చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, వసంత, పద్మ, సునీత, సంతోష, మంజుల, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో ఆదివారం ఆశ కార్యకర్తలు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పావని, అంజలి, రాములమ్మ, అనురాధ, యాదమ్మ, రామానుజమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

జూనియర్ లైన్‌మెన్‌గా మాల్ కారోబార్



లింగంను సన్మానిస్తున్న గ్రామస్తులు

యాచారం: మండలంలోని మాల్ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్న బట్టు లింగంకు విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్‌గా ఉద్యోగం వచ్చింది. పదేళ్లుగా లింగం మాల్ పంచాయతీ కారోబార్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లోనే డిగ్రీతో పాటు ఐటీఐ పూర్తి చేశాడు. టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో ఖాళీల పోస్టులకు పరీక్ష రాయగా తాజాగా ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లైన్‌మెన్‌గా ఎంపికయ్యాడు. లింగాన్ని ఆదివారం స్వచ్ఛంద కార్యకర్త మురళి ఘనంగా సత్కరించారు.

అ'పూర్వ' సమ్మేళనం



1995-96 బ్యాచ్ చేవెళ్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

చేవెళ్ల: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట కలుసుకున్నారు. 1995–96లో స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఓ ఫాం హౌస్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఫాతిమాపూర్ గ్రామంలో..

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా మాత హైస్కూల్‌లో 2008–09 పదోతరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుని ఆనందంగా గడిపారు. తమ తోటి విద్యార్థిని భర్త మరణించడంతో ఆమెకు రూ.15 వేల ఆర్థికసాయం చేశారు.



కొత్తూరు: 2008-09 బ్యాచ్ ఫాతిమా మాత హైస్కూల్ విద్యార్థులు